www.prajasakti.com
ప్రజాశక్తి
ఆదివారం 7 జనవరి 2024
5
డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ



విద్యకు అధిక ప్రాధాన్యతనిస్తున్న సిఎం జగన్


స్టడీ మెటీరియల్ అందజేస్తున్న జెడ్‌పిటిసి

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

సిఎం జగన్ విద్యకు అధిక ప్రాధాన్యత ఇచ్చి విద్యాభివృద్ధికి కషి చేస్తున్నారని జెడ్‌పిటిసి సభ్యుడు గెడ్డం సంపదరావు అన్నారు.గొల్లవిల్లి జెడ్పి ఉన్నత పాఠశాల్లో శనివారం హెచ్‌ఎం ఎల్.రాణి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో టెన్త్ విద్యార్థులకు విద్యా భారతి స్టడీ మెటీరియల్‌ను సంపదరావు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ జొన్నాడ శ్రీ దుర్గ, ఎంపిటిసి సభ్యుడు దోనిపాటి బాలమ్మ, ఎంపిడిఒ కెఎస్.గౌరీకుమారి, మండల విద్యాశాఖ అధికారులు కె.కిరణ్ బాబు, ఎస్.సత్యకృష్ణ, ఆయా పాఠశాలల హెచ్‌ఎం లు పాల్గొన్నారు.

'ఎస్మా' అప్రజాస్వామికం

- రాష్ట్ర ప్రభుత్వ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ప్రజాసంఘాల నాయకులు, అంగన్‌వాడీలు
- 26 రోజుల నుంచి సమ్మెలో కార్మికులు


అమలాపురం కలెక్టరేట్ వద్ద మహాధర్నాలో నినాదాలు చేస్తున్న అంగన్‌వాడీలు (ఫైల్ ఫొటో)

ప్రజాశక్తి-అమలాపురం

అంగన్‌వాడీల సమ్మెను నిషేధిస్తూ అంగన్‌డీలను అత్యవసర సేవలు కిందకి తీసుకొస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఎస్మా చట్టం ప్రయోగించడం అప్రజాస్వామికమని ప్రజాసంఘాల నాయకులు అన్నాయి. దీనిపై అంగన్‌వాడీలు, ప్రజాసంఘాల నాయకులు నిరసన తెలిపారు.

తమ న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని కోరుతూ గత 26 రోజులుగా ఆందోళన చేస్తున్న అంగన్‌వాడీలపై రాష్ట్ర ప్రభుత్వం ఎస్మా చట్టాన్ని ప్రయోగిస్తూ శనివారం అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది. దీనికి సంబంధించిన జిఒ నెంబర్.2ను విడుదల చేసింది. ఈ చట్టం ప్రకారం ఆరు నెలలపాటు సమ్మెలు, నిరసనలు నిషేధిస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం పేర్కొంది. మరోవైపు సమ్మె చేసిన కాలానికి అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్ల వేతనంలో కోత విధించింది. జనవరి నెలకు సంబంధించి సుమారు రూ.3,450 తగ్గించి రూ.8,050 వేతనాన్ని వారి ఖాతాల్లో జమచేసింది.

ఎస్మా అంటే

ఎస్మా అంటే 'ఎసెన్సియల్ సర్వీసెస్ మెయింటినెన్స్ యాక్టు అని అర్థం.సమ్మెలు, నిరసనలు కారణంగా ప్రజల సాధారణ జీవనానికి ఇబ్బంది కలగకుండా కొన్ని రకాల అత్యవసర సేవల నిర్వహణ అవిచ్ఛిన్నంగా కొనసాగేలా చూసేందుకు 1981లో రూపొందించిన చట్టమిది. అత్యవసర సేవలు అందించే ఉద్యోగులు తమ విధులకు హాజరు కాకుండా ఆయా సేవలకు విఘాతం కలిగేలా సమ్మెలోకి దిగితే జనజీవనానికి ఇబ్బంది కలగకుండా చూసేందుకు ప్రభుత్వానికి ఈ చట్టాన్ని ప్రయోగించే అధికారం ఉంటుంది.

రాష్ట్ర ప్రభుత్వ వైఖరి సరికాదు : సిపిఎం

అంగన్‌వాడీల సమ్మెపై ఎస్మాను ప్రయోగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జిఒ నెం.2 జారీ చేయడాన్ని సిపిఎం జిల్లా కమిటీ ఖండిస్తోందని జిల్లా కన్వీనర్ కారెం వెంకటేశ్వరరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. తక్షణమే జివో ను ఉపసంహరించి, వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. 26 రోజులుగా శాంతియుతంగా జరుగుతున్న అంగన్‌వాడీలను ఎస్మా చట్టపరిధిలోకి తీసుకువచ్చి సమ్మెను నిషేధించడం అప్రజాస్వామికమన్నారు. సమస్యలు పరిష్కరించకుండా సమ్మె నిషేదిస్తూ, సమ్మె కాలానికి జీతాల్లో కోత విధించడం దుర్మార్గమన్నారు. న్యాయబద్ధమైన సమ్మెను నిరంకుశ చర్యల ద్వారా విచ్ఛిన్నం చేయాలనుకోవడం అభ్యంతరకరమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మోడీ ప్రభుత్వ అడుగుజాడల్లో ఉద్యమాన్ని అణిచి వేయాలని చూస్తోందన్నారు. ఇదే వైఖరి కొనసాగితే జరిగే పరిణామాలకు రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి వస్తుంద న్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఈ నిరంకుశ చర్యను కార్మిక సంఘాలు, ప్రజా సంఘాలు, పార్టీలు, ప్రజాతంత్ర వాదులు ఖండించాలని సిపిఎం జిల్లా కమిటీ విజ్ఞప్తి చేస్తోంద న్నారు. అంగన్‌వాడీలకు అండగా నిలబడవలసిందిగా ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు.

అంగన్‌వాడీలకు అండగా కాంగ్రెస్ పార్టీ



అంగన్‌వాడీల సమస్యలు పరిష్కారం చూపకుండా రాష్ట్ర ప్రభుత్వం ఎస్మా చట్టం ప్రయోగించడాన్ని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ తీవ్రంగా ఖండిస్తోంది. అంగన్‌వాడీల లను నిర్బంధంతో అణిచివేయాలని చూడటం సిఎం జగన్ అసమర్ధ పాలనకు నిదర్శనం. అంగన్‌వాడీలుచేస్తున్న సమ్మెకు కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుంది. రానున్న అసెంబ్లీ పార్లమెంటు ఎన్నికల్లో జగన్‌ను ఓడించేందుకు అంగన్‌వాడీలు శపదం పూనాలని కాంగ్రెస్ పార్టీ పిలుపునిస్తుంది. **-జంగా గౌతమ్, ఎపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్**

'ఎస్మా'తో సిఎం జగన్ నిరంకుశ పాలన

ప్రజాశక్తి-కొత్తపేట

తమ న్యాయపరమైన డిమాండ్ల కోసం పోరాటం చేస్తున్న అంగన్‌వాడీలపై ఎస్మా ప్రయోగించడం సిఎం జగన్ నిరంకుశత్వ పాలనకు అర్థం పడుతోందని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు నియోజకవర్గ టిడిపి ఇంఛార్జ్ బండారు సత్యానందరావు అన్నారు. కొత్తపేట పూర్వపు సత్య థియేటర్ సెంటర్లో నూతన టిడిపి కార్యాలయాన్ని శనివారం ఆయన ప్రారంభించారు. ఆయన పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా సత్యానందరావు మాట్లాడుతూ నిరంకుశత్వ పాలనను రాష్ట్రం నుంచి పాలద్రోలేందుకు రాష్ట్ర ప్రజలంతా కదలిరావాలని సత్యానందరావు కోరారు.ఈ కార్యక్రమంలో అమలాపురం పార్లమెంట్ అధ్యక్షురాలు రెడ్డి అనంతకుమారి, అమలాపురం పార్లమెంట్ ఇంఛార్జి గంటి హరీష్ మాథుర్, కొత్తపేట నియోజకవర్గ పరిశీలకులు వాసిరెడ్డి రాంబాబు, రాష్ట్ర టిడిపి తెలుగురైతు ప్రధాన కార్యదర్శి ఆకుల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

36 గంటల ధర్నా జయప్రదానికి పిలుపు

యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి జ్యోతిబసు


సమావేశంలో పాల్గొన ఎంఎల్‌సి ఐవి, యుటిఎఫ్ నాయకులు జ్యోతిబసు తదితరులు

ప్రజాశక్తి-అమలాపురం

ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు కావలసిన ఆర్థిక బకాయిలపై విజయవాడలో ఈనెల 9 10 తేదీల్లో 36 గంటల ధర్నా కార్యక్రమం నిర్వహిస్తామని, ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేయాలని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి జ్యోతిబాస్ పిలుపునిచ్చారు. శనివారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు కావలసిన ఆర్థిక బకాయిలను గత ఆగస్టు 24న జరిగిన జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సమావేశంలో అధికారులు సెప్టెంబర్ నెలలో చెల్లిస్తామని తెలియజేశారు. నేటికి ఉద్యోగ, ఉపాధ్యాయులు చెల్లించవలసిన బకాయిలు రూ.18096 కోట్లు అని వివరించారు. ప్రతి నెల1న జీతాలు చెల్లించని కారణంగా ఉద్యోగులు, ఉపాధ్యాయులు బ్యాంకు లోను చెల్లించుట చాలా ఇబ్బందులు పడుతున్నారు అని ఆవేదన వ్యక్తంచేశారు. కానీ ఆ హామీలు నెరవేరని కారణంగా ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఈ బకాయిల చెల్లింపు కొరకు దశలవారీ పోరాటానికి పిలుపునిచ్చింది. ఈ పిలుపులో భాగంగా గత నెల డిసెంబర్ 27నన రాష్ట్రవ్యాప్తంగా అన్ని పాత తాలూకా కేంద్రాల్లో ఆరుగంటల ధర్నా కార్యక్రమం జరిగింది. అదేవిధంగా ఈ నెల జనవరి 3న ఉదయం 9 నుండి సాయంత్రం 9 వరకు ధర్నా కార్యక్రమం అన్ని జిల్లా కేంద్రాల్లో ధర్నా నిర్వహించామన్నారు. అయినా రాష్ట్ర ప్రభుత్వం నుంచి స్పందన లేని కారణంగా ఈనెల 9 10 తేదీలలో విజయవాడలో 36 గంటల ధర్నా కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. ఎంఎల్‌సి ఐవి తదితరులు మాట్లాడారు. విలేకరుల సమావేశంలో పిడిఎఫ్ ఎంఎల్‌సి ఇళ్ల వెంకటేశ్వరరావు, యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పెంకె వెంకటేశ్వరరావు, ఎంటివి. సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.


ముమ్మిడివరంలో ఎస్ఎస్ఎల బైక్ ర్యాలీ

ఎస్ఎస్ఎ సిబ్బంది బైక్ ర్యాలీ

ప్రజాశక్తి-ముమ్మిడివరం

సమగ్ర శిక్షలో పని చేస్తున్న కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల డిమాండ్ల ను పరిష్కరించాలంటు బైక్ ర్యాలీ తో జిల్లా జెఎసి నిరసన చేపట్టింది. ముమ్మిడివరంలో రాష్ట్ర జెఎసి పిలుపులో భాగంగా 18వ రోజైన శనివారం ఎస్ఎస్ఎ లు సమ్మె లో పాల్గొని దీక్షా శిబిరం వద్ద నుంచి మండల విద్యా శాఖ కార్యాలయం వరకు జాతీయ రహదారి 216 పై బైక్ ర్యాలీగా వెళ్లి జిల్లా వ్యాప్తంగా ఉన్న మండల విద్యా శాఖాధికారుల సంఘం అధ్యక్షుడు బొజ్జా రమణ శ్రీకి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జెఎసి నాయకులు సిహెచ్.వెంకన్న బాబు, డి.శ్రీనివాస రావు ఎన్.వెంకట రమణ, ఎ.గౌతమ్ ప్రసాద్, ఎం.అనూష, సత్యనారాయణ, పినిపే శ్రీనివాస్, కె.సుబ్రమణ్యం, సిఆర్‌పిలు తదితరులు పాల్గొన్నారు.


దాతకుచిత్రపటం అందిస్తున్న సహాయ కమిషనర్‌మాధవి

నిత్యాన్నదానానికి రూ.50వేల విరాళం

ప్రజాశక్తి-మామిడికుదురు

అప్పనపల్లి బాలబాలాజీ శాశ్వత నిత్యాన్నదాన ట్రస్టుకు దాత శనివారం విరాళం అందజేశారు. వివరాలు ఇవి.. ఎన్‌టిఆర్ జిల్లా గొల్లపూడి వాసులు తాడేపల్లి భవాని జ్ఞాపకార్థం కుటుంబ సభ్యులు హరిరావు ప్రతి ఏటా సెప్టెంబర్ 9న అన్నదానం జరిపించేందుకు బాలబాలాజీ శాశ్వత నిత్యాన్నదాన ట్రస్టుకు రూ.50,001 వేల విరాళం ఇచ్చారని ఆలయ సహాయ కమిషనర్ గ్రంది మాధవి తెలిపారు. దాతకు ఆలయ చైర్మన్ చిట్టూరి రామకష్ణ, సభ్యులు స్వామి వారి చిత్ర పటం, ప్రసాదం అందచేశారు.

సత్యవాడలో గ్రామ సచివాలయం ప్రారంభం

ప్రజాశక్తి-రామచంద్రపురం

మండలం లోని సత్యవాడ గ్రామంలో నిర్మించిన సచివాలయం, రైతు భరోసా కేంద్రం, విలేజ్ హెల్త్ క్లినిక్ లను శనివారం మండల అధ్యక్షులు పంపన నాగమణి ప్రారంభించారు. జెడ్‌పిటిసి సభ్యురాలు ఓబులనేని వరలక్ష్మి గ్రామ సర్పంచ్ శ్రీమతి సూర్య కళావతి, వైసిపి మండల కమిటీ ఉపాధ్యక్షులు సలాది అర్జున రావు, సలాది శ్రీను, తదితరులు పాల్గొనారు.

అంగన్‌వాడీల 24 గంటల దీక్ష


అమలాపురంలో కలెక్టరేట్ ఎదురుగా ఉన్న అంగన్‌వాడీల దీక్షా శిబిరంలో పాల్గొని మద్దతు తెలుపుతున్న ఎంఎల్‌సి ఐవి, ప్రజాసంఘాల నాయకులు

ప్రజాశక్తి-యంత్రాంగం


డిమాండ్ల సాధనకై అంగన్‌వాడీలు చేపట్టిన సమ్మె శనివారం 26వ రోజుకు చేరింది. అంగన్‌వాడీలపై రాష్ట్ర ప్రభుత్వం ఎస్మా చట్టం ప్రయోగించింది. రాష్ట్ర ప్రభుత్వం వైఖరిపై అంగన్‌వాడీలు తీవ్ర నిరసన తెలిపారు. ఈ సందర్భంగా 24 గంటల దీక్ష చేపట్టారు. సమ్మెలో భాగంగా పొర్లు దండాలు పెట్టారు. మాక్ క్యాబినెట్ నిర్వహించారు. **అమలాపురం** అంగన్‌వాడీలు న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోరుతూ అమలాపురం కలెక్టరేట్ కార్యాలయం ఎదురుగా శనివారం 24 గంటల నిరాహార దీక్షలు ప్రారంభించారు. ఈ దీక్షలను పిడిఎఫ్ ఎంఎల్‌సి ఇళ్ల వెంకటేశ్వరరావు, జన విజ్ఞాన రాష్ట్ర గౌరవ అధ్యక్షులు డాక్టర్ చెలికాని స్టాలిన్ ప్రారంభించారు. అంగన్‌వాడీల సమ్మె మీద ఎస్మా చట్టం ఎలా ప్రయోగిస్తారని ఎంఎల్‌సి ఐవి అన్నారు. స్టాలిన్ మాట్లాడుతూ ఎన్ని రోజులు సమస్యలు పరిష్కారం చేయకుండా రోడ్లమీద కూర్చోబెట్టిన సిఎం జగన్‌కు మహిళలంతా తగిన గుణపాఠం చెప్పాలన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కారెం వెంకటేశ్వరావు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం కార్మికులపై తీవ్ర నిర్బంధాలు గురిచేస్తుందన్నారు. అంగన్‌వాడీ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.కృష్ణవేణి మాట్లాడుతూ అంగన్‌వాడీలు ఉద్యోగులు కానప్పుడు ఎస్మా ఎలా ఉపయోగిస్తారని ఆమె ప్రశ్నించారు. ప్రభుత్వం ఇచ్చిన నెంబర్ 2 సర్క్యులర్ ను అంగనవాడీలు దాహనం చేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు బి.వెంకటలక్ష్మి, సిఐటియు జిల్లా కార్యదర్శిలు నూకల బలరాం, జి.దుర్గాప్రసాద్, మహిళా సంఘంజిల్లా కార్యదర్శి నాగ వరలక్ష్మి, టిడిపి,జనసేన, కాంగ్రెస్ పార్టీ నాయకులు సంఘీభావం తెలియజేశారు. ఈ దీక్షలో అంగన్‌వాడీ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.కృష్ణవేణి, జిల్లా కార్యవర్గ సభ్యురాలు ఎం.దుర్గమ్మ, బేబీ గంగరత్నం, పి అమూల్య, కె.వెంకటలక్ష్మి, కె.రత్నకుమారి తదితరులు ఈ పాల్గొన్నారు. **ముమ్మిడివరం** సమస్యలు పరిష్కారించాలంటు సమ్మె చేస్తున్న అంగన్ వాడీల పై ఎస్మా ప్రకటిస్తూ ప్రభుత్వం జిఒ విడుదల చేయడాన్ని సిఐటియు జిల్లా కార్యదర్శి జి.దుర్గా ప్రసాద్ తీవ్రంగా ఖండించారు. స్థానిక ఐసిడిఎస్ కార్యాలయం వద్ద అధ్యక్ష, కార్యదర్శులు జయలక్ష్మి, దుర్గా మల్లేశ్వరి ల ఆధ్వర్యంలో అంగన్‌వాడీ వర్కర్లు శిబిరంలో ప్రభుత్వ తీరును నిరసిస్తూ మాక్ క్యాబినెట్ నిర్వహించి తమ నిరసనను వ్యక్తం చేశారు. నిరసనలో సెక్టార్ లీడర్ ధనలక్ష్మి, జి.శ్రీదేవి, వి.తలుపులమ్మ, ఎన్. విజయ కుమారి, కె.సత్యవతి, సుబ్బలక్ష్మితో పాటు అంగన్ వాడీ 500 కార్యకర్తలు మరియు సహాయకులు తదితరులు పాల్గొన్నారు.**మండపేట** వారి న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద అంగన్‌వాడీలు చేపట్టిన సమ్మెలో భాగంగా శనివారం నిరసన తెలిపారు. అనంతరం పలువురు అంగన్‌వాడీ నాయకులు మాట్లాడుతూ కనీస వేతనం రూ.26వేలు, గ్రాడ్యుయేట్, పిఎఫ్ అందించడంతోపాటు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తోందన్నారు. సమస్యలు పరిష్కరించకుండానే సెంటర్లు తెరవాలని ప్రభుత్వం కలెక్టర్ ల ద్వారా ఆదేశాలు జారీ చేస్తోందన్నారు. అంగన్‌వాడీ సెంటర్లు తెరవకుంటే క్రమశిక్షణ చర్యలు తప్పవని ప్రభుత్వం చెబుతోందని ఇటువంటి తాటాకు చప్పుళ్ళకు అంగన్‌వాడీలు భయపడేదిలేదన్నారు. అంగన్‌వాడీలకు అన్నీ ఇచ్చామని ప్రభుత్వం చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని ఖండించారు. సమస్యలు పరిష్కరించుకుంటే అంగన్‌వాడీ కేంద్రాలు తెరిచేది లేదని స్పష్టం చేశారు. పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం దిగి వచ్చే వరకు సమ్మె కొనసాగుతుందని స్పష్టం చేశారు. సమ్మెను మరింత ఉధతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ నాయకులు ఆదిలక్ష్మి, బేబీ, వజ్రం, సూర్యకుమారి, కుమారి తదితరులు పాల్గొన్నారు. **మామిడికుదురు** తహశీల్దారన్ కార్యాలయం ఎదుట సమ్మె చేస్తున్న అంగన్‌వాడీలు శనివారం పొర్లు దండాలతో నిరసన తెలిపారు. న్యాయబద్ధమైన సమ్మె ను నిరంకుశ చర్యల ద్వారా విచ్ఛిన్నం చేయాలనుకోవడం అభ్యంతరకర మన్నారు. అంగన్ వాడీల సమ్మె ఎ స్మా ప్రయోగించడాన్ని ప్రజా సంఘాలు తీవంగా ఖండిచాయి. **కొత్తపేట** తమ డిమాండ్లు నెరవేర్చాలంటూ కొత్తపేట అంగన్‌వాడీ కార్యకర్తలు శనివారం మోకాళ్లపై నడుస్తూ నూతన నిరసన కార్యక్రమం చేపట్టారు. రాష్ట్ర సంఘం సిఐటీయూ పిలుపుమేరకు తమ డిమాండ్లు నెరవేర్చా లని నినాదాలు చేశారు అంగన్‌వాడీ యూనియన్ నాయకురాలు పి.వెంకటలక్ష్మి, కె.సూర్య కళ తదితరులు మాట్లాడారు. అంగన్‌వాడీలపై ఎస్మా చట్టం ప్రవేశ పెట్టడం దారుణమని అన్నారు. చట్టాలతో ఉద్యమాలు అణచివేయడం దారుణమన్నారు. వెంటనే ప్రభుత్వం ఎస్మా చట్టాన్ని ఉపసంహరించుకోవాలన్నారు నియోజకవర్గంలోని నాలుగు మండలాల అంగన్‌వాడీలు నిరసన కార్యక్రమాల్లో పాల్గొన్నారు


ముమ్మిడివరంలోమాక్ క్యాబినెట్ తో నిరసన తెలిపిన అంగన్‌వాడీలు



అమలాపురంలో కలెక్టరేట్ ఎదురుగా శిబిరలో నిద్రిస్తున్న అంగన్‌వాడీలు


మామిడికుదురు లో పొర్లు దండాలతో అంగన్‌వాడీల నిరసన

కార్టూ'నిజం'



పలుచోట్ల నూతన పించన్ల పంపిణీ


అమలాపురం రూరల్‌లో తాండవపల్లిలో నూతన పెన్షన్లను పంపిణీ చేస్తున్న సర్పంచ్ తదితరులు

ప్రజాశక్తి-యంత్రాంగం

నూతన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో జిల్లాలో పలుచోట్ల శనివారం జరిగింది. ఆయా కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొని లబ్ధిదారులకు పింఛన్లు అందజేశారు. **అమలాపురం(అల్లవరం)** అమలాపురం ఎంపీ చింతా అనురాధ, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్, ఎంఎల్‌సి బొమ్మి ఇజ్రాయిల్ అల్లవరం మండలం అల్లవరం గ్రామంలో పింఛన్ పంపిణీలో పాల్గొని లబ్ధిదారులకు పింఛన్ అందజేశారు. కార్యక్రమంలో అల్లవరం ఎంపిపి ఇ.శేషారావు, జెడ్‌పిటిసి సభ్యుడు కొనుగు గౌతమి, ఎంపిడిఒ కష్ణమోహన్, సర్పంచ్ బొమ్మి బాలవేణి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పినిపే విశ్వరూప్ లబ్ధిదారులకు రూ.2కోట్ల53లక్షల83వేలు 8,461 మందికి సంబంధించిన చెక్కును అందించారు. **అమలాపురం రూరల్** రెడ్డిపల్లిలో నూతనంగా మంజూరై పింఛన్లు, పింఛన్లకు అదనం గా పెరిగిన నగదును సర్పంచ్ ప్రసన్న ప్రవీణ్ ఆధ్వర్యంలో శనివారం పంపిణీ చేశారు. రూ.25లక్షలు కవరేజ్ ఆరోగ్యశ్రీ కార్డు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నల్లా సతీష్, రాజులపూడి మహేష్, రేలింగి ప్రవీణ్ కుమార్, చింతపల్లి జ్యోతి,విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. తాండవపల్లి సచివాలయంలో గ్రామ సర్పంచ్ గంగుమళ్ళ ఏసుబాబు అధ్యక్షతన నూతన పెన్షన్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ గుత్తాల సత్యనారాయణ, మండల వైసిపిఅధ్యక్షులు బొంతు గోవిందు శెట్టి, ఎంపిటిసి సభ్యుడు రేవు శ్రీనుబాబు, ఎంపిడిఒ జె.వెంకటేశ్వరరావు, గ్రామ కార్యదర్శి,గ్రామ కమిటీ అధ్యక్షులు పరమట శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. **మండపేట** స్థానిక రైస్ మిల్లర్స్ అసోసియేషన్, సీతారామ ఫంక్షన్ హాల్ లో వైస్సార్ పెన్షన్ కానుక కార్యక్రమం మున్సిపల్ ఛైర్ పర్సన్ నూక దుర్గారాణి ఆధ్వర్యంలో జరిగింది. ముఖ్య అతిధులుగా జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు వేగుళ్ల పట్టాభిరామయ్యా చౌదరి, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు రెడ్డి రాజాబాబులు విచ్చేసిపి మాట్లాడాతూ పట్టణంలో నూతనంగా 102 వివిధ రకాల పెన్షన్లు మంజూరయ్యాయన్నారు. దీంతో పాత కొత్త కలిపి 7209 లబ్ధిదారులకు పింఛను అందజేస్తున్నామన్నారు. కార్యక్రమంలోకౌన్సిల్ విప్ పోతంశెట్టి ప్రసాద్, కౌన్సిలర్లు చిట్టూరి సతీష్, మలసాని సీతామహాలక్ష్మీ, శెట్టి కళ్యాణి,గ్రంథి శ్రీనివాసు, మెండు బాపిరాజు తదితరులు పాల్గొన్నారు.**ఆలమూరు** పింఛన్ మొత్తం రూ.3 వేలకు పెంచిన సందర్భంగా చొప్పెల్ల పంచాయతీ ఆవరణలో గ్రామ సర్పంచ్ దంగేటి చంద్రకళ బాపణయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో ని ఎంపిపి తోరాటి లక్ష్మణరావు, జెడ్‌పిటిసి సభ్యురాలు తోరాటి సీత మహాలక్ష్మి పాల్గొనిప్రారంభించారు. వారు మాట్లాడుతూ ఈ గ్రామంలో జనవరి 2024 నుంచి 1023 మంది పాతవారికి, నూతనంగా మంజూరైన 10 మంది కొత్తవారికి రూ.3 వేల చొప్పున రూ.30,31,500లు అందజేయనున్నట్లు స్పష్టంచేశారు. మాజీ ఎంపిపి తోరాటి రాంబాబు, గ్రామ వైసిపి అధ్యక్షుడు వాసన రాజు, ఉపసర్పంచ్ తోరాటి దుర్గారావు, వైసిపి నేతలు జాంపోలు మాణిక్యం, జలగం వెంకన్న కార్యదర్శి ఎం.శ్యామ్ సుందరం తదితరులు పాల్గొన్నారు.


ఆలమూరు మండలం చొప్పెళ్లలో పింఛన్ అందజేస్తున్న ఎంపిపి లక్ష్మణరావు, సర్పంచ్ చంద్రకళ తదితరులు

ఆదర్శ పాఠశాల్లో సంక్రాంతి సంబరాలు

ప్రజాశక్తి-రామచంద్రపురం

మండలంలోని వేగాయమ్మ పేటలో గల ఆదర్శ పాఠశాలలో ఏర్పాటుచేసిన సంక్రాంతి సంబరాల్లో మండల అధ్యక్షులు అంబటి భవాని శనివారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన భోగిమంటలు, సంక్రాంతి ముగ్గులు, సాంప్రదాయ వేషధారణలో పిల్లలు ప్రదర్శించిన కళాకతులు ఆమె పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ భారతీయుల సాంప్రదాయ పండగల్లో ఒకటైన సంక్రాంతి పండగ స్నేహ భావాలు పెంపొందించేందుకు ఎంతో దోహదపడుతుం దన్నారు. సంస్కతి, సాంప్రదాయాలు పట్ల విద్యార్థుల్లో మక్కువ పెంచాలని సూచించారు. కార్యక్రమంలో ఎంఇఒ-2 నాగేశ్వర మాట్లాడుతూ భారతీయ పండుగలు సాంప్రదాయాలు ప్రదర్శనలు విద్యార్థుల్లో మన సంస్కతి పట్ల అవగాహన పెంచేందుకు తోడ్పడతాయన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు దేవెళ్ళ నాగమణి, వెంకటాయపాలెం సర్పంచ్ ఎల్లమెల్లి సతీష్ కుమారి, వేలంపాలెం ఎంపిటిసి సభ్యుడు తుమ్మూరి సుబ్బలక్ష్మి, పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలపై పోరు... ఉద్యమాల హోరు

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి



సమస్యలపై కార్మిక లోకం పోరుబాట పట్టింది. ఉద్యమాలు చేస్తూ న్యాయం కోసం ఎదురుచూసోంది. మరో పక్క ప్రజా ఉద్యమాలను కట్టడి చేసేందుకు ప్రభుత్వం నానా కుట్రలు పన్నుతోంది. ఎలాగైనా అణచివేయాలనే ధోరణితో చివరికి ఎస్మాను సైతం ప్రయోగించింది. అయినప్పటికీ ఉద్యమాన్ని వీడేది లేదని, సమస్యలను పరిష్కరించాల్సిందేనని కార్మిక లోకం ముక్తకంఠంతో స్పష్టం చేస్తోంది.

హామీలు అమలు చేయాలంటూ అంగన్‌వాడీలు 26 రోజులుగా సమ్మెలో ఉన్నారు. వారు సమ్మెలో ఉండగా అంగన్‌వాడీ కేంద్రాల తాళాలు బద్ధలు కొట్టించి ప్రభుత్వం అబాసుపాలైంది. అయినప్పటికీ తన బుద్ధిని మార్చుకోకుండా మరో అడుగు ముందుకు వేసి సమ్మెను నిషేదిస్తూ ఎస్మాను ప్రయోగించింది. శాంతియుతంగా జరుగుతున్న ఆందోళనలపై ప్రభుత్వ వైఖరిపై సర్వత్రా విమర్శలు విన్పిస్తున్నాయి. గత వారంలో ప్రజా ప్రతినిధుల ఇళ్ల ముట్టడి కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించారు. ప్రజా ప్రతినిధుల ఇళ్లు, కార్యాలయాల వద్దకు వెళ్లి నిరసనలు తెలిపి వినతిపత్రాలను అందజేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరారు. త్వరలోనే తీపికబురు అంటూ ఓ మంత్రి హామీ ఇచ్చినప్పటికీ ఆచరణలో భిన్నమైన పరిస్థితులునెలకొన్నాయి. మరోవైపు అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణ అస్తవ్యస్తంగా మారింది. చిన్నారులకు, బాలింతలు, గర్భిణులకు పౌష్టికాహార పంపిణీలో అవాంతరాలు ఎదురవుతున్నాయి. వాలంటీర్లు, సచివాలయ ఉద్యోగులకు ఇతర విధులు ఉండటంతో కేంద్రాల నిర్వహణ భారంగా మారింది. అలాగే విద్యాశాఖలోని సమగ్ర శిక్ష అభియాన్ కాంట్రాక్టు ఉద్యోగులు డిసెంబరు 20న సమ్మెలోకి వెళ్లిన విషయం విధితమే. గడిచిన 16 రోజులుగా వివిధ రూపాలలో తమ నిరసన తెలుపుతున్నారు. వారిపైనా ప్రభుత్వం అణచివేతకు పాల్పడింది. నాయకులను అక్రమ అరెస్టులు చేయించింది.

మున్సిపల్ కార్మికులు సైతం సమ్మెలోకి దిగడంతో పట్టణాలు, నగరాల్లోన పారిశుధ్యం క్షీణిస్తోంది. వారి సమస్యలను పరిష్కరించాల్సిన ప్రభుత్వం అలా కాకుండా పోటీ కార్మికులను దింపి సమ్మెను నిర్వీర్యం చేసేందుకు కుట్రలు పన్నింది. కార్మికుల మధ్య గొడవలు సృష్టించాలని చూసింది. దీన్ని కార్మికులు సమర్ధవంతంగా ఎదుర్కొన్నారు. ఒక పక్క కరోనా కలవరం మొదలైంది. ఈ సమయంలో పారిశుధ్యంపై దృష్టిసారించాల్సి ఉంది. కార్మికుల సమ్మెతో నానాటికీ పారిశుధ్యం క్షీణిస్తున్నా ప్రభుత్వం మాత్రం తన మొండి వైఖరిని వీడట్లేదు. వారి సమస్యల పరిష్కారానికి ముందుకు రావట్లేదు.

అధికార పార్టీలో సిట్టింగులకు సెగ

మరోపక్క రాజకీయంగానూ ప్రకంపనలు చోటుచేసుకుంటున్నాయి. అధికార వైసిపి సిట్టింగులకు సెగ పెట్టడంతో రాజకీయం రంజుగా మారింది. నియోజక వర్గాల వారీగా విడుదల చేసిన సమన్వయ కర్తల జాబితా మరింత మంటలు రేపుతోంది. జిల్లా అధ్యక్షుల పేర్లు సైతం ఖరారు చేయకపోవడంతో ఉత్కంఠ నెలకొంది. ఇప్పటికే సీటు దక్కని సిట్టింగుల్లో తీవ్ర అసంతృప్తి నెలకొంది. వారు ఇతర పార్టీల వైపు చూడటంతో కేడర్‌లో అయోమయం నెలకొంది. ఇదిలా ఉండగా అధికార పార్టీ ప్రచార యావ మరింత పతాక స్థాయికి చేరింది. ఇప్పటికే పట్టాదారు పాస్‌పుస్తకాలపైనా, ధృవీకరణ పత్రాలపైనా జగన్ ఫొటోలతో ముద్రించడం విమర్శలకు దారి తీసింది. తాజాగా సామాజిక పింఛన్లను సైతం రాజకీయానికి వాడుకుంది. ఒకటో తేదీన ఇవ్వాల్సిన పింఛను ప్రభుత్వ తీరుతో ఏడు తేదీన అందుకోవడంతో సర్వత్రా విమర్శలు వెల్లువెత్తాయి. మరోవైపు జనసేనాని పవన్ కళ్యాణ్ ఉమ్మడి జిల్లాపై దృష్టి సారించారు. ఈ మేరకు నియోజకవర్గాల వారీగా సమీక్షలు చేశారు.

కొండ దిగనంటున్న కూరగాయలు

కూరగాయల ధరలు కొండదిగనంటున్నాయి. కార్తీక మాసం దాటినా ధరలు పేలుతున్నాయి. బహిరంగ మార్కెట్లో టమోటా రూ.50 చొప్పున, కిలో మిచ్చి రూ.80 చొప్పున, చిక్కుడు కాయలు సైతం కిలో రూ.100 మార్కు దిగిరానంటున్నాయి. మరోవైపు బియ్యం ధరలూ పెరగటంతో సామాన్యులకు కంటి మీద కునుకు కరువైంది. తుఫాను నేపధ్యంలో తాజాగా కూరగాయల తోటలకు పంటనష్టం వాటిల్లిన విషయం విధితమే. దీంతో మరి కొన్ని రోజులపాటు ఈ ధరలు నేలను తాకే అవకాశం లేదని వ్యాపారులు అభిప్రాయ పడుతున్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా చొరవ చూపి ధరలు అందుబాటులోకి వచ్చేలా చర్యలు చేపట్టాలని కొనుగోలు దారులు విజ్ఞప్తి చేస్తున్నారు.

నేరాలు ఘోరాలు

పేకాట శిబిరాలపై దాడులు

ప్రజాశక్తి-ఆత్రేయపురం

మండలంలోని గ్రామాలలో పేకాట ఆడుతున్నారని సమాచారం రావడం తో ఎస్ఐ బివై.కిరణ్ కుమార్ తన సిబ్బందితో శనివారం దాడులు నిర్వహించారు . ఈ దాడులలో నార్కెడిమిల్లి గ్రామంలో పేకాట ఆడుతున్న నలుగురు వ్యక్తులను అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి రూ.61,920 స్వాధీన పరుచుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు

సారా విక్రేత అరెస్ట్

ప్రజాశక్తి-ఆత్రేయపురం

నాటు సారా విక్రయిస్తున్న వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు. వివరాలు ఇవి.. రాజవరం గ్రామ శివారు శనివారం నాటు సారా అమ్ముతున్నారని సమాచారం రావడంతో ఎస్ఐ బి వై.కిరణ్ కుమార్ సిబ్బందితో వెళ్లి నాటు సారా అమ్ముతున్న కొల్లి రవికుమార్ ను అరెస్ట్ చేశారు. అతని వద్ద నుంచి ఐదు లీటర్ల నాటు సారా స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి కొత్తపేట కోర్టు లో ప్రవేశపెట్టగా న్యాయమూర్తి రిమాండ్ విధించినట్లు ఆయన తెలిపారు

నాటు సారాతో వ్యక్తి అరెస్టు

ప్రజాశక్తి - సీతానగరం

సారాను విక్రయిస్తున్న వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు. ముందస్తుగా వచ్చిన సమాచారంతో శనివారం మండలంలోని ఇనగంటివారి పేటలో సారాను విక్రయిస్తున్న చాకలి చంద్రమోహన్‌ను అరెస్టు చేసి ఒక లీటర్ సారాను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ కె.చిరంజీవి చెప్పారు. ఆ వ్యక్తిని కోర్టులో హాజరు పర్చగా 14 రోజులు రిమాండ్ విధించినట్లు తెలిపారు.

పేకాట శిబిరంపై దాడి

ప్రజాశక్తి - సీతానగరం

మండలంలోని వంగలపూడి గ్రామ శివారులో పేకాట శిబిరంపై పోలీసులు దాడి చేశారు. ఈ దాడిలో ఏడుగురు వ్యక్తులను అరెస్టు చేశారు. వారి వద్ద నుండి రూ.2860లను స్వాధీనంచేసుకున్నారు. వారిని స్టేషన్ బెయిల్ ఇచ్చి విడుదల చేసినట్లు ఎస్ఐ చిరంజీవి తెలిపారు.

సారా బట్టీలపై దాడులు

ప్రజాశక్తి - గోపాలపురం

సారా బట్టీలపై దాడులు నిర్వహించి నాటు సారా, బెల్లపు ఊటను ధ్వంసం చేసినట్లు ఎస్ఐ కె. సతీష్ కుమార్ తెలిపారు. మండలంలోని కరగపాడు గ్రామము శివారులో నాటు సారా తయారీ కేంద్రం(బట్టి)పై దాడి చేసినట్లు తెలిపారు. ఈ దాడులలో తయారు చేసిన 40 లీటర్ల సారాను స్వాధీనం చేసుకుని, సారా తయారు చేయుటకు నిల్వ చేసిన 800 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేసి, ఒక వ్యక్తిని అరెస్టు చేసి సారా తయారు చేయుటకు ఉపయోగించిన సామాగ్రిని స్వాధీనం చేసుకున్నామని తెలిపారు.

మద్యం నిందితుల బైండోవర్

ప్రజాశక్తి - కరప

మండలంలోని అక్రమ బెల్ట్ షాపులు నిర్వహిస్తూ, అదేవిధంగా నాటు సారా తయారు చేస్తున్న 30 మంది నిందితులను మండల మెజిస్ట్రేట్, తహాశీల్దార్ పొన్నమండ శ్రీనివాసరావు ఎదుట బైండోవర్ చేసినట్లు ఎక్సైజ్ సిఐ జెవి.భవాని తెలిపారు. బైండోవర్ అయిన నిందుతులంతా సక్రమంగా వ్యవహరించకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ ఎంవివిబి.కుమార్ పాల్గొన్నారు.

200 మందికి వైద్య పరీక్షలు

ప్రజాశక్తి -సామర్లకోట రూరల్

శనివారం సామర్లకోట మండలం పెద్ద బ్రహ్మదేవంలో శారద రామకృష్ణ సేవాసమితి విశ్వ మానవతా సంస్థ ఆధ్వర్యంలో ఉచిత హోమియోపతి వైద్య శిబిరం నిర్వహించినట్టు సమితి కార్యదర్శి వింజమూరి విశ్వనాథ్ తెలిపారు. విశ్వ మానవత సంస్థ ప్రతినిధి పెమ్మాడి వీరభద్ర వర్మ ఆధ్వర్యాన ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు జరిగిన కార్యక్రమంలో ఫిట్స్, చిన్నపిల్లల్లో మందబుద్ధి, మానసిక సమస్యలు, ఆస్తమా, పక్షవాతం, నిద్ర పట్టకపోవుట, కీళ్లవాతం, హార్ట్ సమస్యలు, ఫైల్స్, ఫిస్టులా, సొరియాసిస్, డెంగ్యూ ఫీవర్స్, స్త్రీలలో గైనిక్ అనారోగ్య సమస్యలు గల 200 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేసినట్లు విశ్వనాథ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి నాయకులు పాల్గొని రోగులకు సహకరించారు.

వల్లభ స్వామి ఆదాయం లెక్కింపు

ప్రజాశక్తి - పెద్దాపురం

తిరుపతి గ్రామంలోని శ్రీ శృంగార వల్లభ స్వామి ఆలయానికి శనివారం ఒక రోజు వివిధ టిక్కెట్ల ద్వారా రూ.1,04,390, అన్నదాన విరాళాల ద్వారా రూ.50,345, కేశ ఖండన ద్వారా రూ 3,720 ఆదాయం సమకూరిందని ఆలయ ఇఒ పులి నారాయణమూర్తి తెలిపారు. యాత్రికులకు ఉదయం పులిహోర ప్రసాదం, మధ్యాహ్నం మహా అన్నదానం నిర్వహించమన్నారు. యాత్రికులకు దేవస్థానం చైర్మన్ కర్రి వెంకట జగదీశ్వరరావు, ధర్మకర్తలు, ఎంపిటిసిలు కుంచే బుచ్చిరాజు, అర్చకులు పెద్దింటి నారాయణాచార్యులు, పురుషోత్తమాచార్యులు, ఆలయ సిబ్బంది కృష్ణ, రమేష్, సత్యనారాయణ, స్వచ్ఛంద సేవకులు అంజనీకుమార్, పాల్గొన్నారు.

రేషన్ సరుకుల పంపిణీ తనిఖీ

ప్రజాశక్తి - పెద్దాపురం

పట్టణ పరిధిలో సంచార వాహనం ద్వారా రేషన్ సరుకులు పంపిణీని శనివారం ఆర్‌డిఒ సీతారామారావు తనిఖీ చేశారు. నిబంధనల ప్రకారం ఎండియు ఆపరేటర్స్ రేషన్ కార్డుదారులకు సరుకులు పంపిణీ చేస్తున్నదీ లేనిదీ పరిశీలించారు. సరుకులు పంపిణీ సమయంలో సచివాలయాల వాలంటీర్లు వాహనం దగ్గర ఉంటున్నదీ లేనిదీ పరిశీలించారు. సరుకుల పంపిణీపై రేషన్ కార్డుదారులను అడిగి తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ లబ్ధిదారులకు రేషన్ సరుకులు సక్రమంగా పంపిణీ చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహాశీల్దారు జితేంద్ర, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

సింపోజియంలో ఆదిత్య విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-గండేపల్లి

సూరంపాలెం ఆదిత్య ఇంజనీరింగ్ విద్యార్థి వై.గీతామాధురి, ఇటీవల భీమవరం విష్ణు ఇన్‌స్టిట్యూట్ అఫ్ టెక్నాలజీలో నిర్వహించిన నేషనల్ లెవెల్ స్టూడెంట్ టెక్నికల్ సింపోజియంలో ద్వితీయ స్థానం సాధించారు. ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.శ్రీనివాసరెడ్డి, డీన్ డాక్టర్ ఎస్.రామశ్రీ, విభాగాధిపతి డాక్టర్ ఎ.వానతి, ఇతర అధ్యాపక బృందం విద్యార్థులను అభినందించారు.

తెలుగు భాష సజీవం

హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి భవానీప్రసాద్

ప్రజాశక్తి - రాజానగరం

తెలుగు బాష సజీవంగానే ఉంటుందని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ గ్రంథి భవానీ ప్రసాద్ అన్నారు. ఆంధ్ర సారస్వత పరిషత్, చైతన్య విద్యాసంస్థల సంయుక్త ఆధ్వర్యంలో గైట్ ఇంజినీరింగ్ కళాశాలలో జరుగుతున్న త్రిదిన అంతర్జాతీయ తెలుగు మహాసభ రాజరాజ నరేంద్ర వేదికపై శనివారం 'పత్రికా సాహిత్య సదస్సు'ను నిర్వహించారు. ఈ సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. తెలుగు పత్రికలను కొని చదివి ప్రోత్సహించాలన్నారు. తెలుగు నేర్చుకోవడమే కాకుండా రాయడం, మాట్లాడటాన్ని విస్తతంగా అలవాటు చేసుకోవాలన్నారు. తద్వారా తెలుగు జాతికి కీర్తి పెంచాలని సూచించారు. వివిధ పత్రికల సంపాదకులు, సహ సంపాదకులు తదితరులు ఈ సదస్సులో పాల్గొన్నారు.

అలరించిన సాంస్కతిక కార్యక్రమాలు

అంతర్జాతీయ తెలుగు మహాసభలో సాంస్కృతిక కార్యక్రమాలు అలరిస్తున్నాయి. ఘంటశాల రవికుమార్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు జరిగాయి. వివిధ పాఠశాలల విద్యార్థులు ప్రదర్శించిన నృత్యరూపకాలు ఆకట్టుకున్నాయి. అనంతరం చైతన్య రాజు అధ్యక్షతన గజల్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన సభలో తెలుగు సంస్కృత అకాడమీ చైర్మన్ డాక్టర్ లక్ష్మీపార్వతి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. భావితరాలకు మన సంస్కృతి తెలుసుకోడానికి అంతర్జాతీయ తెలుగు మహాసభ దోహదం చేస్తుందన్నారు. ఎంపీ భరత్ మాట్లాడుతూ తెలుగు విశిష్టతను తెలిసే విధంగా ఈ సభ ఉందన్నారు.. గుజరాత్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సిహెచ్ మానవేంద్రరాయ్, రుడా చైర్మన్ రౌతు సూర్యప్రకాశరావు, బసవరాజు తదితరులు పాల్గొన్నారు. అనంతరం సినీ నటుడు గౌతంరాజు, కవి భాస్కరభట్ల రవికుమార్ తదితరులకు పురస్కారాలు అందించారు.



తెలుగు మహాసభలో సాంస్కృతిక ప్రదర్శన

తెలుగు మమకార భాష కావాలి : వరప్రసాదరెడ్డి

తెలుగు అధికార భాష అంటున్నారని నిజానికి మమకార భాష కావాలని శాంతా వసంత ట్రస్ట్ వ్యవస్థాపకులు పద్మభూషణ్ డాక్టర్ కెఐ.వరప్రసాదరెడ్డి అన్నారు. కృతజ్ఞతాంజలి సభలో ఆయన మాట్లాడారు. ఏ జాతి ఔన్నత్యమైనా భాష, సంస్కృతి, సంప్రదాయాలపై ఆధారపడి ఉంటుందన్నారు.

25 నాటికి 1,300 టిడ్కో ఫ్లాట్ల అప్పగింత

ప్రజాశక్తి-మండపేట

స్థానిక 20వ వార్డు వైఎస్ఆర్ కాలనీలోని మొదటి పేజ్ లో భాగంగా 1300 టిడ్కో ఫ్లాట్లను నెల 25వ తేదీ నాటికి లబ్ధిదారులకు అందజేస్తామని మున్సిపల్ ఛైర్‌పర్సన్ పతివాడ నూక దుర్గారాణి, కోఆప్షన్ సభ్యులు రెడ్డి రాజబాబు అన్నారు. శనివారం టిడ్కో అధికారులతో కలిసి అక్కడ జరుగుతున్న పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫిబ్రవరి నెల చివర వారంలో రెండో ఫేజ్ మిగిలిన ఫ్లాట్లు లబ్ధిదారులకు అందజేస్తామన్నారు. ఫ్లాట్లు ఎప్పుడు ఇస్తారాని లబ్ధిదారులు ఎదురుచూస్తున్నారని ఎంఎల్‌సి తోట త్రిమూర్తులు ఆధ్వర్యంలో త్వరితగతిన పూర్తిచేసి అందిస్తామన్నారు. కార్యక్రమంలో కౌన్సిల్ విప్ పోతంశెట్టి ప్రసాద్, టౌన్ కన్వీనర్ ముమ్మిడివరపు బాపిరాజు, కౌన్సిలర్లు శెట్టి కళ్యాణి, గ్రంథి శ్రీనివాసు, మెండు బాపిరాజు,పిల్లి శ్రీనివాసు, సొసైటీ చైర్మన్ పెంకే గంగాధరం, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



పనులు పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ రాణి తదితరులు

యానాం వార్తలు

యానాం ప్రజా ఉత్సవాలు ప్రారంభం

ప్రజాశక్తి - యానాం

పర్యాటకశాఖ, వ్యవసాయ రైతు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 20వ యానాం ప్రజా ఉత్సవాలు, 22వ ఫల పుష్ప ప్రదర్శన కార్యక్రమాలు శనివారం రాత్రి అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. స్థానిక జిఎంసి బాలయోగి క్రీడా మైదానంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక వేదికపై ప్రాంతీయ పరిపాలనాధికారి ఆర్.మునిస్వామి అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి పుదుచ్చేరి ప్రభుత్వ ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు, అగ్రికల్చర్ డిడి శివ సుబ్రహ్మణియన్, మున్సిపల్ కమిషనర్ అరుల్ ప్రగాశం, ఎస్‌పి రఘునాయిగం అతిథులుగా హాజరై ఉత్సవాలను ప్రారంభించారు. ఉత్సవాలలో తొలిరోజు రఘు బృందం సినీ జానపద గీతాలు, తదితర కార్యక్రమాలు నిర్వహించారు. మరో రెండు రోజుల పాటు ఈ ఉత్సవాలు జరగనున్నాయి.

జాతీయ బాల్ బ్యాడ్మింటన్‌కు ఎంపిక

ప్రజాశక్తి - యానాం

నేషనల్ బాల్ బ్యాడ్మింటన్ ఛాంపియన్షిప్ పోటీలకు యానాం బాల్ బ్యాడ్మింటన్ క్లబ్ నుంచి కర్రి నూకేష్ వర్మ, జగడం ప్రవీణ్ కుమార్, చింతా వాసు ఎంపికయ్యారని క్లబ్ సెక్రటరీ కాపగంటి అనురాగ ఆదర్శ శేష సుమన్ తెలిపారు. వీరు పుదుచ్చేరి రాష్ట్రం తరపున ఆడతారన్నారు. వీరికి బొట్టా శ్రీనివాస్ శిక్షణ ఇచ్చారన్నారు. ఈ ముగ్గురు స్పోర్ట్స్ కోటాలో చెన్నై సెయింట్ జోసెఫ్ ఇంజినీరింగ్ కళాశాలలో ఉచితంగా విద్యను అభ్యసిస్తున్నారని తెలిపారు. ఎంపికైన సందర్భంగా వీరిని పలువురు అభినందించారు.

నాథ్‌బాబు, సర్పంచ్‌లకు సన్మానం

ప్రజాశక్తి- మామిడికుదురు(పి.గన్నవరం)

పి.గన్నవరం టిడిపి నూతన కార్యాలయంను శనివారం జోన్ -2 పరిశీలకులు మందలపు రవి ప్రారంభించారు. జిల్లా టిడిపి ఎస్‌సి సెల్ నాయకులు చిన్నం బాల విజయరావు ఆధ్వర్యంలో టిటిడి మాజీ సభ్యుడు డొక్కా నాథ్‌బాబు, స్థానిక సర్పంచ్ బొండాడ నాగమణిలను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎంబిసి సభ్యులు యడ్లపల్లి తుక్కియ్య, టిడిపి నాయకులు వక్కలంక బుల్లియ్య తదితరులు పాల్గొన్నారు.

వంటావార్పుతో మున్సిపల్ కార్మికుల నిరసన

ప్రజాశక్తి-యంత్రాంగం

సమస్యలు పరిష్కరించాలని మున్సిపల్ కాంట్రాక్టు కార్మికుల సమ్మె చేపట్టారు. శనివారం 12వ రోజు కొనసాగింది. మండపేటలో వంటావార్పు చేసి కార్మికులు నిరసన తెలిపారు.

మండపేట స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద సమస్యల పరిష్కారం కోరుతూ మున్సిపల్ కాంట్రాక్ట్ పారిశుధ్య కార్మికులు చేపట్టిన సమ్మె శనివారానికి నాటికి 12వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా పారిశుధ్య కార్మికులు వంటావార్పు కార్యక్రమం నిర్వహించారు. అనంతరం పలువురు కార్మిక నాయకులు మాట్లాడుతూ పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కార్మికులకు జీతాలు ప్రభుత్వం పెంచాలన్నారు. నిత్యం పట్టణ ప్రజల ఆరోగ్య కోసం తమ ప్రాణాలను పణంగా పెట్టి పట్టణ పరిశుభ్రత కోసం పనిచేసే కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం వెనకడుగు వేయడం సరికాదన్నారు. కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, సిఎం జగన్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ నెరవేర్చాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, పిఎఫ్, ఇఎస్ఐ, పింఛన్ సౌకర్యం కల్పించాలని కోరారు. సమ్మె చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడం దురదష్టకరమన్నారు. కార్యక్రమంలో కార్మిక సంఘ నాయకులు బంగారు కొండ, కోమరపు నరేంద్ర, లోవరాజు, సవరపు సరోజినీ, బంగారు అన్నవరం, మల్లవరపు సువార్త, మడికి హేమలత, సిహెచ్.వెంకటలక్ష్మి, భాను, సన్యాసమ్మ తదితరులు పాల్గొన్నారు. **రామచంద్రపురం** ఎపి మున్సిపల్ కార్మికుల యూనియన్(ఎఐటియుసి) ఆధ్వర్యంలో కార్మికుల సమస్యలపై రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న నిరవధిక సమ్మె రామచంద్రపురంలో శనివారం కొనసాగింది. ఈ నిరసన శిబిరాన్ని మున్సిపల్ సీనియర్ నాయకుడు బండి అప్పారావు, పెద్దిరెడ్డి రాము ప్రారంభించారు, శిబిరంలో కార్మికులు వారి సమస్యలు, కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారంగా సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, కాంట్రాక్ట్ కార్మికులందరికీ కనీస వేతనం రూ.26.వేలు ఇవ్వాలని, కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగులందరికీ సంక్షేమ పథకాలు ఇవ్వాలని, పర్మినెంట్ కార్మికులకు సిపిఎస్ రద్దుచేసి, ఒపిఎస్ అమలు చేయాలని, నినాదాలుచేశారు .శిబిరానికి రెల్లి కుల పెద్దలు పడ్డాది సత్తిబాబు, వడ్డాది రాజు, ఎం.గణపతి వచ్చి మాట్లాడారు. న్యాయమైన సమస్యలపై చేస్తున్న పోరాటానికి సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నామని అవసరమైతే మీతో పాటు మేము కూడా సమ్మె శిబిరాల్లో పాల్గొంటామని తెలియజేశారు. **ముమ్మిడివరం** ఎన్నికల ముందు మున్సిపల్ కార్మికులను రెగ్యులర్ చేస్తామని ఇచ్చిన హామీని అమలు చేయాలంటు కార్మికులు మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడించి కంచాల మోత మోగించి నిరసన ఆందోళనను కొనసాగించారు. ముమ్మిడివరం నగర పంచాయతీ కార్యాలయం ఎదుట మున్సిపల్ కాంట్రాక్ట్ మరియు ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు పెట్టా శివ ప్రసాద్ అద్వర్యం లో రాష్ట్ర జెఎసి పిలుపు మేరకు మున్సిపల్ కార్మికులు చేపట్టిన సమ్మె శనివారం 12రోజుకు చేరింది. సమ్మెలో పాల్గొన్న కార్మికులకు నిరసన శిబిరం నుంచి కార్యాలయానికి ర్యాలీగా వెళ్లి ముట్టడించారు..కార్యక్రమంలో మున్సిపల్ ఉద్యోగులు ఎస్.అరుణ్ కుమార్, నక్కా అరుణ్, ఎం. శ్రీనివాసరావు, కాశి జార్జి, జి.రమేష్, ఎస్.శరత్, ఎ.సత్తిబాబు, వెంకట రమణ తదితరులు కార్మికులు పాల్గొన్నారు. **ముమ్మిడివరం** ఎన్నికల ముందు మున్సిపల్ కార్మికులను రెగ్యులర్ చేస్తామని ఇచ్చిన హామీని అమలు చేయాలంటు కార్మికులు మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడించి కంచాల మోత మోగించి నిరసన ఆందోళనను కొనసాగించారు. ముమ్మిడివరం నగర పంచాయతీ కార్యాలయం ఎదుట మున్సిపల్ కాంట్రాక్ట్ మరియు ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు పెట్టా శివ ప్రసాద్ అద్వర్యం లో రాష్ట్ర జెఎసి పిలుపు మేరకు మున్సిపల్ కార్మికులు చేపట్టిన సమ్మె శనివారం 12రోజుకు చేరింది. సమ్మెలో పాల్గొన్న కార్మికులకు నిరసన శిబిరం నుంచి కార్యాలయానికి ర్యాలీగా వెళ్లి ముట్టడించారు..కార్యక్రమంలో మున్సిపల్ ఉద్యోగులు ఎస్.అరుణ్ కుమార్, నక్కా అరుణ్, ఎం. శ్రీనివాసరావు, కాశి జార్జి, జి.రమేష్, ఎస్.శరత్, ఎ.సత్తిబాబు, వెంకట రమణ తదితరులు కార్మికులు పాల్గొన్నారు.



మండపేటలో వంట వార్పు చేస్తున్న మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికులు



ముమ్మిడివరం మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టిడించిన కార్మికులు

సంక్షేమం, అభివృద్ధే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

సంక్షేమం, అభివృద్ధే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ పేర్కొన్నారు. శనివారం మంత్రి అమలాపురం మండలం కామనగరువు లో గ్రామ సర్పంచ్ నక్క అరుణకుమారి అధ్యక్షతన పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొని శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ దంగేటి డోలా మణి రుద్ర, ఎంపిపి కూడుపూడి భాగ్యలక్ష్మి, ఉపసర్పంచి రాజులపూడి భాస్కరరావు, చెల్లుబోయిన శ్రీనివాసరావు, బొంతు గోవిందు శెట్టి, తదితరులు పాల్గొన్నారు. **ఉప్పలగుప్తం** ఎస్ టి యు 75 వసంతాల వజ్రోత్సవ వేడుకల కార్యక్రమంలో భాగంగా శనివారం భీమనపల్లి జెడ్‌పి ఉన్నత పాఠశాల ఆవరణలో మంత్రి పినిపే విశ్వరూప్ మొక్కలు నాటారు. ఎస్‌టియు మండల శాఖ అధ్యక్షులు వై.శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వజ్రోత్సవ వసంత వేడుకల పోస్టర్‌ను మంత్రి విశ్వరూప్ ఆవిష్కరించి విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులు ప్రత్యేక దష్టి సారించాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ పెయ్యల రాజ్ కుమార్, జెడ్‌పిటిసి సభ్యుడు గెడ్డం సంపదరావు,డాక్టర్ వైఎస్ఆర్ హార్టికల్చర్ యూనివర్సిటీ బోర్డు సభ్యులు జిన్నూరి వెంకటేశ్వరరావు,వ్యవసాయ సలహా మండలి మండల చైర్మన్ మానే శ్రీను, మండల విద్యాశాఖ అధికారులు కె.కిరణ్‌బాబు, ఎస్.సత్యకృష్ణ,హెచ్‌ఎం,ఎన్. సత్యనారాయణ పాల్గొన్నారు.

ఉపాధ్యాయునికి అభినందనలు

ప్రజాశక్తి-ఐ.పోలవరం

జాతీయ అటల్ మారథాన్ విజ్ఞాన శాస్త్ర ప్రదర్శనలకు, కమిషనర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ రాష్ట్ర స్థాయి వారు 29మందిని జాతీయ స్థాయిలో ఎంపికచేశారు. వీరు మైసూర్ శిక్షణా తరగతులకు వెళతున్నారు. వీరిలో ఐ.పోలవరం మండలం పరిధిలో ఉన్న జి వేమవరం జెడ్‌పి ఉన్నత పాఠశాల్లో పని చేస్తున్న ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయుడు యు.వి.వెంకట్రావు జిల్లా నుంచి హాజరవుతున్నారు. డిఇఒ కమల కుమారి, జిల్లా సైన్స్ అధికారి జి.సుబ్రహ్మణ్యం, ఐ.పోలవరం ఎంఇఒ ఎన్.కొండారెడ్డి, కె.తిరుమలరావు తదితరులు వెంకట్రావును శనివారం అభినందనలు తెలిపారు.

మూడు గ్రామాల్లో 'బాబు ష్యూరిటీ'

ప్రజాశక్తి-కపిలేశ్వరపురం

మండలంలోని మాచర, శీరాంపురం, మాచర మట్టలు గ్రామాల్లో శనివారం టిడిపి ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. ఎంఎల్‌ఎ వేగుళ జోగేశ్వరరావు పాల్గొనిపార్టీ శ్రేణులతో ఆయన ఇంటింటి కి తిరిగి రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న వ్యతిరేక విధానాలను వివరించారు. అనంతరం పలువురు టిడిపిలో చేరారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సీనియర్ సివిల్ జడ్జిగా వెంకటేశ్వరరావు నియామకం

ప్రజాశక్తి-రామచంద్రపురం

రామచంద్రపురం సివిల్ కోర్టులో సీనియర్ సివిల్ జడ్జిగా కె.వెంకటేశ్వరరావు నియమితులయ్యారు. శనివారం స్థానిక సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో ఆయన బాధ్యతలు స్వీకరించారు. స్థానిక బార్ అసోసియేషన్ అధ్యక్షులు పిల్లి మురళీమోహన్, వెంకటరమణ, కార్యదర్శి వాడ్రేవు సాయి ప్రసాద్ ఆధ్వర్యంలో న్యాయవాదులు మర్యాద పూర్వకంగా ఆయన కలిసి శుభాకాంక్షలు తెలిపారు. సివిల్ కోర్టులో సీనియర్ సివిల్ జడ్జిగా కె.వెంకటేశ్వరరావుకు అనపర్తి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పినిపే వెంకట రామకృష్ణ, కార్యవర్గ సభ్యులు పుష్పగుచ్ఛాలను అందజేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ ఉపాధ్యక్షులు డిఎస్-ఎస్.శర్మ, పి.సత్యనారాయణ, జాయింట్ సెక్రటరీ చిన్నం వీర్రెడ్డి, న్యాయవాదులు పిల్లా పధ్వీ, డిపి.శాస్త్రి, టి. చలపతి, కెవివి.సత్యనారాయణ, లకాని కమలకుమారి, ఎస్.సత్యనారాయణ, తారకేశ్వరరావు, సుబ్బారావు, పాల్గొన్నారు.



సీనియర్ సివిల్ జడ్జికి స్వాగతం పలుకుతున్న న్యాయవాదులు